TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 10 | మంగళవారం, ఫిబ్రవరి 10, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు గెలిస్తే వాళ్లు

# అభివృద్ధి చేస్తారా?

**హైదరాబాద్ :** భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయా లని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్ని కల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చా రని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీ ని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు. బండి సంజయ్ మాటమార్చారు : మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు."2014-19 వరకు రాజ్యసభలో




బీజేపీకి మెజార్టీ లేదు. 2014-19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు." - రేవంత్ రెడ్డి, సీఎంప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారు : ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ. 6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు. మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క-సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ల ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు.

## ఏ అవసరం ఉన్నా

# అండగా నిలుస్తా

**ఖమ్మం, ఫిబ్రవరి 9:** ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్య లు చేశారు. గత 10 సంవత్స రాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సు లు, సహకారంతో మధిర మున్సిపా



లిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశాన వాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఓటుకు నోటు కేసు

# సాక్ష్యాలను కాల్చేశారు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9:** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు. కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త,



దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త?మ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

### సైబర్ నేరగాళ్ల వేధింపులు తాళలేక

# వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, ఫిబ్రవరి 9, :** సైబర్ నేరగాళ్ల వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. మూడు రోజులుగా సాగుతున్న మానసిక వేధింపులను తట్టుకోలేక ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామానికి చెందిన కోరం రామారావు అనే వ్యక్తి బలవన్మ రణానికి పాల్పడ్డారు. మృతుడు రామారావు రాసిన సూసైడ్ నోట్ ప్రకారం, సైబర్ నేర గాళ్లు ఆయన ఫోన్‌ను హ్యాక్ చేశారు. గత మూడు రోజులుగా నిరంతరం ఫోన్ చేస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు. ఈ వేధింపులు భరించలేక రామారావు గడ్డి మందు తాగి ఆత్మహ త్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ.. పరిస్థితి విషమిం చడంతో రామారావు మృతి చెందారు. చనిపోయే ముందు రామారావు రాసిన నోటు ఇప్పుడు కలకలం రేపుతోంది. తన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, ఫోన్ హ్యాక్ చేసి వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ప్రాణం పోవడానికి కారణమైన సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదనతో నోటులో కోరారు. రామారావు మృతితో తిప్పాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల ప్రచార

# పర్వం ముగిసింది

### - తాయిలాల పంపిణీ జోరందుకుంది!


**హైదరాబాద్ :** పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు



ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు..

## ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ర్యాంకులు

# మొదటి స్థానం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో నూతన సంస్కరణలు తీసుకు వస్తున్నారు. ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు.. అదే టెక్నాలజీ సాయంతో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందనే దానిపై ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించు కుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటుగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు ఏ మేరకు చేరుతోంది.. ప్రజలలో సంతృప్త స్థాయి ఎంతమేరకు ఉందనే దానిపై చంద్ర బాబు ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటూ ఉంటారు. అలాగే ఎమ్మెల్యేల పనితీరుపైనా.. నియో జకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు ఎంత మేరకు అందుబాటులో ఉంటున్నారనే దానిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. పర్యవేక్షణ మాత్రమే కాదు.. వెనుకబడిన ఎమ్మెల్యేలకు సూచ నలు, మందలింపులు కూడా ఉంటాయి. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు కూడా నిర్వహించారు చంద్రబాబు.. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఎక్కువమంది తొలిసారిగా శాసన సభ్యులైన వారే ఉన్న కారణంగా.. వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వస్తున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిప దికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాం కులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కుల తో పాటుగా.. ఏ,బీ, సీ, డీ గ్రేడ లుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు దికగా తీసుకుని నియోజ కవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల వివరాలను తాజాగా వెల్లడించారు.

# సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

- రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ
- సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు
- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్
- బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ

**న్యూ ఢిల్లీ :** హిందూ మహాసముద్ర ప్రాంత ంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటిం చింది. ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో



సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని పేర్కొన్నారు. భారత్- సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ-మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు చెప్పారు.

# హార్వర్డ్‌కు పోయినా

## రేవంత్‌రెడ్డి భాష మారదు

**సిద్దిపేట, ఫిబ్రవరి 9, :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెం డర్ ఇవ్వట్లేదు కానీ.. స్కాం క్యాలెండర్ మాత్రం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కార్‌లో నెలకో కుంభకోణం వెలుగు చూస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా, అంతరిక్షానికి పోయినా ఆయన భాష మారదని సెటైర్లు గుప్పించారు. దుబ్బాకలో హరీశ్‌రావు,



ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం. రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని హరీశ్‌రావు విమర్శలు చేశారు. 420 హామీలు ఇచ్చి రెండున్నరేళు అయిందని.. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఒక్క బసు ఫ్రీ ఇచ్చారని... కానీ మగవాళ్లకు డబుల్ రేట్ చేశారని ధ్వజమెత్తారు. తాను పొడుగు ఉన్నానని, ఇంగ్లీష్ వస్తదని మాజీమంత్రి కేటీఆర్‌ను ఇంగ్లీష్ రాని రేవంత్‌రెడ్డి తిడుతున్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ సర్కార్‌లో రెండుసార్లు రైతుబంధు ఇచ్చి.. మరో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి బంద్ చేసిండు తప్ప.. కొత్తవి ఏమన్నా అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకురావడమే కేసీఆర్ చేసిన తప్పు అని ప్రశ్నించారు. దేవుడిని మోసం చేసిన రేవంత్‌రెడ్డి ప్రజలను కూడా మోసం చేస్తారని ఎద్దేవా చేశారు. నీళ్లివ్వకపోతే కొట్లాడుతాం..రేవంత్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాకు మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ఎందుకు రావడం లేదంటే.. ఇక్కడ తాను ఉన్నానని, కాంగ్రెస్‌కి ఒక్క సీటు కూడా రాదని ఇక్కడకు రావట్లేదని హరీశ్‌రావు విమర్శలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'లైన్స్ క్లబ్' బాసట

**- 24 వేల విలువైన బెంచీలు వితరణ**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:**
దుమ్ముగూడెం:మండలంలోని రామారావు పేట గ్రామం, ఒడ్డు గుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్స్ ఫ్యామిలీ లైన్స్ క్లబ్ సభ్యులు అండగా నిలిచారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ. 24,000 విలువైన బల్లలను (డెస్కులు) సోమవారం వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లైన్స్ క్లబ్ తమ వంతు సాయం అందించింది. ఈ బల్లల ఏర్పాటుతో విద్యార్థులు కింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతంగా పాఠాలు వినే అవకాశం కలిగింది.: మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను గుర్తించి, పిల్లల విద్యకు తోడ్పడుతున్న క్లబ్ సభ్యులను గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ..డాక్టర్స్ ఫ్యామిలీ మెంబర్ లు కమలా రాజశేఖర్....వనజ మోహనరావు...భారతి నారాయణ్ రావు. పవన్..సిద్దారెడ్డి..నరసింహ చ

## విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** భద్రాచలం విచ్చేసిన కర్మంఘాట్ టెంపుల్ బోర్డు మెంబెర్,టీపీసీసీ సోషల్ మీడియా తెలంగాణ స్టేట్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్,భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ యడమకంటి సుధాకర్ రెడ్డి.అనంతరం భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.


## రిపబ్లిక్ డే పరేడ్ విద్యార్థి విశ్వాస్ తేజ్ కు ఘన సన్మానం



**ఖానాపురం ఫిబ్రవరి 9 ( నమస్తే భారత్ ) :**
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ సైనిక్ స్కూల్ విద్యార్థి విశ్వాస్ తేజ్ న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో రిపబ్లిక్ డే పరేడ్ చేసినందున సైనికస్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్ అద్వర్యంలో ఘనంగా సన్మానించారు.తమ బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి విశ్వాస్ తేజ్ సుమారు 8 ఎన్ సీసి క్యాంపుల్లో పాల్గొని, ఇతర బెటాలియన్ విద్యార్థులతో ఎంతో పోటీని ఎదుర్కొని రిపబ్లిక్ డే పరేడ్ కి ఎన్నికవ్వడం తమ సైనిక్ స్కూల్ కు గర్వకారణమని అన్నారు. న్యూఢిల్లీలో సుమారు నెల రోజులు ట్రైనింగ్ మరియు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇతర సైనిక పటాలాలతో కలిపి గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ,భారత ప్రధాని నరేంద్ర మోడీ , ఇతర విదేశీ ప్రతినిధుల సమక్షంలో పరేడ్ లో పాల్గొనడం తమ సైనిక్ స్కూల్ యొక్క ప్రతిష్టను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాడని సంతోషిస్తున్నామన్నారు. విశ్వాస్ తేజ్ ను ఇతర విద్యార్థులు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్ దామోదర్ రెడ్డి, డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ అనూష, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సుజాత ,ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యయేతర సిబ్బంది, విద్యార్థులు విశ్వాస్ తేజను అభినందించారు.

## కొబ్బరిచెట్టు పై నుంచి పడి వ్యక్తి మృతి

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 9 :** ప్రమాదవశాత్తు కొబ్బరి చెట్టు నుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గౌతంనగర్‌కు చెందిన శీలం బాలయేసు(33) కూలి పనులు చేస్తుంటారు. పనుల నిమిత్తం గౌతంనగర్‌లో కొబ్బరి చెట్టు కొట్టడం కోసం స్నేహితుడితో కలిసి వెళ్లాడు.పనులు చేస్తుండగా సాయంత్రం చెట్టు పైనుంచి పడిపోయినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, గాంధీ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు తెలిసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# 465 సర్వే లో ఉన్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**

**- సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బైక్ ర్యాలీ**

**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 465 సర్వే నెంబర్ లో ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని, ఆ ఇండ్లకు మున్సిపాలిటీ శాఖ పన్నులు వసూలు చేసి టాక్స్ తీసుకుంటున్న మున్సిపల్ శాఖ అధికారులు నేటి వరకు పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. మరిపెడ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా సోమవారం 4, 5,8,12 వార్డులలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆకాంక్షిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ మరిపెడ నుండి ప్రారంభమై అన్ని వార్డులలో పర్యటించింది, అంతకుముందు ఈ బైక్ ర్యాలీ ప్రారంభించిన అలవాల వీరయ్య మాట్లాడుతూ మరిపెడ గ్రామపంచాయతీ ఉన్న కాలంలోనే గత 30 సంవత్సరాలుగా పట్టణంలో నివసిస్తున్న ప్రజలు డబ్బులు పెట్టి కొనుక్కున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలం గడుపుకుంటూ వస్తుందన్నారు. గత మున్సిపాలిటీ ఎన్నికల్లో 465 సర్వే నెంబర్లు ఉన్న ఇండ్లను రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిరాని ఆరోపించారు. గత బిఆర్ఎస్ పాలనలో నేటి కాంగ్రెస్ హామీలతో ప్రజలు మరోసారి మోసపోతున్నారని పేర్కొన్నారు. అంతేగాక ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న పట్టణ వ్యాపారస్తులకు ప్రజలకు అండగా నిలబడి వాటిని తగ్గించే వరకు సిపిఎం పోరాడిందని గుర్తు చేశారు. మున్సిపాలిటీ నిధులతో అభివృద్ధి చేయకుండా తోడు దొంగల కాంట్రాక్టు పనుల టెండర్లను, కాంట్రాక్టర్ల లాభాల కోసం చేపట్టిన పనులు పూర్తి చేయకుండానే బిల్లులు ఎలా మాయమైతాయని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిపిఎం మున్సిపాలిటీలో నాలుగు వార్డులలో పోటీలో నిలిచిందన్నారు. ఆ వార్డులలో సిపిఎం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే పదవుల కోసం అమ్ముడు పోతారని, ఎవరు అధికారంలో ఉంటే వారి పార్టీ చేరి అవినీతి అక్రమాలకు పాల్పడడం ఆనవాయితీగా మారిందని అలాంటి వారికి అవకాశం ఇవ్వకుండా ఓడించి, ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, సిపిఎం అభ్యర్థులు బాణాల రాజయ్య, అలవాల ఏకమ్మ, బాణాల శైలజ, అలవాల మహేష్, పాల్గొన్నారు



# ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో ఆరవ తరగతిలో ప్రవేశంనకు దరఖాస్తు




**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**
తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో ఆరవ తరగతిలో ప్రవేశంనకు గిరిజన బాల బాలికలు సులభంగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సెల్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించి తప్పనిసరిగా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా నమోదు చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సిబ్బందికి సూచించారు.సోమవారం నాడు తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు ఏర్పాటుచేసిన ఆన్లైన్ సెంటర్ ను ఆయన పరిశీలించి, ఇంతవరకు ఎంతమంది విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవడానికి గిరిజన బాలబాలికల సౌకర్యార్థం ఐటిడిఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగినందున, అర్హులైన బాలబాలికలకు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా ఆరో తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు నమోదు చేయాలని, ఇక్కడికి రాకుండా వారికి దగ్గరలోనే ఉన్న నెట్ సెంటర్లలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునే బాలబాలికల వివరాలు ప్రిన్సిపాల్ లు తెప్పించుకోవాలని, నెట్ సెంటర్లలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులకు సంబంధించిన ప్రవేశ రుసుము 100 రూపాయల మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు. నెట్ సెంటర్ల పైన తప్పనిసరిగా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల గ్రామాల పరిధిలోని గిరిజన బాలబాలికల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆరో తరగతిలో ప్రవేశం కొరకు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఈ ఎం ఆర్ ఎస్ సిబ్బంది మహేష్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటీడీఏ సహకారాలు: ఏ పీ ఓ డేవిడ్ రాజ్



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**
అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటీడీఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారులో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం వచ్చిన దరఖాస్తులలో పోడు భూములు సమస్యలు, రైతుబంధు రుణాలు, పోడు భూములకు సంబంధించిన పట్టాల కొరకు, వ్యవసాయానికి సంబంధించిన కరెంటు మోటారు కొరకు, సోలార్ విద్యుత్ కనెక్షన్ ద్వారా బోరు బావులు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ట్రై కార్ సబ్సిడీ రుణాల కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు, సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, వితంతు, ఒంటరి మహిళ పింఛన్లు ఇప్పించుట కొరకు గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబాలను విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఒ సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏ పి ఓ పవర్ వేణు, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, పి వి టి జి అధికారి గన్యా,మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్ మరియు ఇతర శాఖల సిబ్బంది నరేందర్, లింగా నాయక్, మోహన్, జోగారావు, ముత్తయ్య, భార్గవి, పాల్గొన్నారు.



# లక్ష్మీదేవుని పల్లి గుడుల అభివృద్ధికి విభిన్న దాతల విశేష సహకారం

**నమస్తే భర్త షాద్ నగర్ ఫిబ్రవరి09:** లక్ష్మీదేవుని పల్లి గ్రామంలోని గుడుల అభివృద్ధి, ప్రతిష్ఠాపన కార్యక్రమాల నేపథ్యంలో పలువురు దాతలు ముందుకు వచ్చి విలువైన విరాళాలు, నిర్మాణ సామగ్రిని అందజేశారు.గుడికి రామాలయానికి సంబంధించిన విరాళాలు: నాగులపల్లి శివ కుమార్ గౌడ్ రామాలయం ఉత్సవ విగ్రహాలు కల్లెపు ఉషయ్య నాగపవ, హుండీ విరాళం మురళీకృష్ణ ఉపాధ్యాయుడు హనుమాన్ గుడికి గోపురం శివాలయం, పోశమ్మ గుడుల అభివృద్ధికి కల్లెపు వెంకటయ్య శివాల యం గోపురం పసుపుల నర్సింలు (మాజీ సర్పంచ్) పోశమ్మ గుడి గోపురం తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ "గ్రామంలోని ప్రతి గుడి అభివృద్ధికి దాతలు ఐక్యంగా ముందుకు రావడంష్ట గర్వకారణం. ఈ సేవలు భవిష్యత్ తరాలకు శాశ్వతంగా నిలిచిపోతాయి" అని తెలిపారు.లక్ష్మీదేవుని పల్లి గ్రామంలోని గుడుల అభివృద్ధికి సహకరించిన ప్రతి దాతకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎన్నికల్లో వేసే ఓటు 5 రకాలు - మీరు వేస్తున్నది ఏ రకమో మీకు తెలుసా?



రాష్ట్రంలో ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరగగా, మరికొన్ని గంటల్లో పురపాలక ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అయితే ఎలక్షన్స్? ఏవైనా ఓటు మాత్రం ఒక్కటే. కానీ మీరు ఓటు వినియోగించుకొనే పద్ధతులను అనుసరించి అవి ఐదు రకాలు ఉంటాయి. అవి ఏంటంటే?
ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ముందుగానే వేసే ఓటును 'పోస్టల్? బ్యాలెట్'?గా పిలుస్తారు.పోలింగ్? రోజు వేసే ఓటును సాధారణ ఓటు అంటారు.
నగరానికి దూరంగా ఉండి, పోలింగ్? రోజున రాలేకపోయిన సైనికులు తదితరులు వేసే ఓటును 'సర్వీస్ ఓటు' అంటారు.ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేయలేని సిబ్బంది స్పెషల్? పర్మిషన్? తీసుకుని, తమకు బదులుగా వేరొకరితో ఓటు వేయించడాన్ని 'ప్రాక్సీ ఓటు' అంటారు.ఓటరును పోలింగ్? ఏజెంట్? సవాల్ చేసిన సమయంలో ఓటరు ఓటు వేయడానికి ముందు నిర్ధారించి వేసే దాన్ని 'ఛాలెంజ్? ఓటు' అంటారు.
మీరు పోలింగ్ కేంద్రానికి చేరుకునే సమయానికి వేరొకరు మీ ఓటును అప్పటికే వేసి ఉంటే, మీరు మళ్లీ వేసే ఓటును 'టెండర్ ఓటు' అంటారు. దీనిని బ్యాలెట్ పెట్టెలో వేయకుండా, ఎన్నికల అధికారి వద్ద ఒక ప్రత్యేక కవరులో ఉంచుతారు. ఈ ఓటును ఓట్ల లెక్కింపు రోజున పరిగణనలోకి తీసుకుంటారు.పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షలు : నగర మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చులకు ఎన్నికల సంఘం ఓ రేటును నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల పాలనాధికారులు మున్సిపల్?, పట్టణ పాలక కమిషనర్లకు వివరాలు పంపించారు. వీటిని అభ్యర్థులకు సరఫరా చేసి ధరల పట్టిక ప్రకారంగానే ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రచారంలో ఉపయోగించే 63 అంశాలతో ప్రతిదానికో ధరను నిర్ణయించారు. వాటి సైజు, విస్తీర్ణం ప్రకారంగా రేట్లను నిర్ణయించారు. ఒక్కో అభ్యర్థి పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షల్లోపు ఖర్చు చేయాల్సి ఉంటుంది.చికెన్? బిర్యానీ రూ.100, మటన్? బిర్యానీ రూ.120 : వస్త్ర బ్యానర్లు 100 నుంచి 10,000 విస్తీర్ణం వరకు రూ.6 వేల నుంచి రూ.4 లక్షల వరకు ఉంటుంది. సైకిల్? రిక్షా నుంచి ఇన్నోవా వరకు రూ.400 నుంచి రూ.3,500, హోటల్?? గదుల అద్దె రూ.1500 నుంచి రూ.2 వేలు, హోర్డింగ్?లు రూ.7 వేల నుంచి రూ.10 వేలు, వాహన డ్రైవర్ (రోజుకు) బొలెరోకు రూ.3 వేలు, కార్యకర్తకు రూ.500, వీఐపీ కుర్చీకి రూ.1000, సోఫాకు రూ.1500, ప్లాస్టిక్? కుర్చీకి రూ.20, టేబుల్?కు రూ.500. జెండాకు రూ.30, ప్రచార తోరణం 100 ఎస్.ఎఫ్?.టి రూ.10 వేలు, శాఖాహార భోజనం రూ.80, మాంసాహారం రూ.150, చికెన్? బిర్యానీ రూ.100, మటన్? బిర్యానీ రూ.120, లెమన్? రైస్ 80, వైట్? టెంట్? రూ.3 వేలు, షామియానా రూ.1500, వేడుక మందిరం అద్దె రూ.20 వేలు, ద్విచక్ర వాహనం పెట్రోల్? ఛార్జీలు రూ.200, టీ–షర్టు రూ.100, జెండా రూ.30, టోపీ రూ.40, వాటర్? బాటిల్? రూ.20, వాటర్? ప్యాకెట్? రూ.1, వాటర్? క్యాన్? 20 లీటర్లు రూ.10, పార్టీ గుర్తుతో మాస్కులు రూ.8, వేదికపైన పూలతో అలంకరణ రూ.2 వేలు, లౌడ్? స్పీకర్లు రూ.2500 నుంచి రూ.3500, మల్టీకలర్? పోస్టర్లు 1,000 నుంచి 10 వేల వరకు రూ.5 వేల నుంచి రూ. 3.6 లక్షలు, వీడియో, కెమెరా ఛార్జీలు రూ.3 వేలు, డప్పులు ఒక్కొక్కరికీ రూ.700, కళా బృందాలు ఒక్కొక్కరికి రూ.1000, టీ రూ.10, టపాకాయాలు 1 కిలోకు రూ.800, గజమాల రూ.1000, పవర్? జనరేటర్? రూ.5 వేల నుంచి రూ.7 వేలు.45 రోజుల్లో సమర్పించాలి : జిల్లా పాలనాధికారులు పేర్కొన్న ధరల ప్రకారం అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక బృందాలు వాడవాడలా తిరుగుతూ ప్రచారాలను వీడియోల్లో చిత్రీకరించి ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చు జాబితాలో చేర్చనున్నారు. అభ్యర్థులు లెక్కలు తక్కువగా చూపించినా, ఎన్నికల అధికారులు తీయించిన వీడియోల ప్రకారం వ్యయం నిర్ధారించనున్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచినా, ఓడినా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి 45 రోజుల్లో పూర్తిస్థాయిలో ఖర్చు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. లేదంటే గెలుపొందిన అభ్యర్థి ఎన్నికను రద్దు చేస్తారు. ఓడిన అభ్యర్థులు రానున్న మూడేళ్ల పాటు ఎలాంటి ఎన్నికల్లోనైనా పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది.

### ప్రచార పర్వం ముగిసింది - తాయిలాల పంపిణీ జోరందుకుంది!

పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.
జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అలాగే 742 మంది జోనల్ అధికారులు, 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్ బృందాలు, 1,370 రిటర్నింగ్ అధికారులు, 1,547 ఏఆర్‌వోలు, 9వేల 560 పోలింగ్ అధికారులు, 31 వేల 428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బందిని భద్రతలో వినియోగించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఈనెల 13వ తేదీ ఉదయం ఏ పార్టీ నుంచి ఎంతమంది పోటీచేస్తున్నారంటే : రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు, రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవాలు సాధించారు. కోదాడ మున్సిపాల్టీలో ముగ్గురు వికారాబాద్‌లో ఇద్దరు ఎన్నిక లేకుండానే కౌన్సిలర్లయ్యారు. మహబూబ్‌నగర్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో ఒకరు చొప్పున ఏకగ్రీవమయ్యారు. ఆలంపూర్, వికారాబాద్ మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవగా మిగతా 12 చోట్ల కాంగ్రెస్ నాయకులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ 2,948, బీఆర్ఎస్ 2,634, బీజేపీ 2,634 వార్డుల్లో పోటీలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వార్డుల్లో కలిపి 2,786 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ 38, బీఎస్పీ 213, సీపీఎం 128, ఎంఐఎం 282, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288, సీపీఐ 168, జనసేన 332 స్థానాల్లో పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాభైరెండున్నర లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 116 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కలిపి పురుష ఓటర్లు 25 లక్షల62 వేల 369 ఉండగా మహిళలు 2680014 మంది, థర్డ్‌జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 52 లక్షల 43023 మంది ఓటర్లు ఉన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ**

**నమస్తే భారత్; భద్రాద్రి కొత్తగూడెం** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,వేల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70, వేల రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. 33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నిత మైనవిగా,45 సాధారణ పోలింగ్ కేంద్రాల ంగా గుర్తించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవ డం జరుగుతుంద ్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

# పొడిచన్ పల్లి హై స్కూల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం




**పాపన్నపేట, ఫిబ్రవరి 09:(నమస్తే భారత్ ప్రతినిధి):** పాపన్నపేట మండలంలోని పొడిచన్ పల్లి హైస్కూల్లో సోమవారం స్వయం పాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలిగా కీర్తన,ఎం ఈఓ గా తేజస్విని, డిప్యూటీ డి ఈ ఓ గా పరమేశ్వర్,డిఈ ఓగా సాయి చరణ్ గౌడ్,కలెక్టర్ గా పావని ఉపాధ్యాయులుగా పి ఈటీలు గా విద్యార్థులు వ్యవహరించారు.విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి వారికి పాఠాలు భోదించారు. పాఠశాల లో తమకు ఈరోజు ఎదురైన అనుభవాలను పంచుకున్నారు.భవిష్యత్ లో ఉన్నత స్థానాలలో తాము ఉంటామని తెలిపారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇంచార్జి ఎం ఈ ఓ ఎ.ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్,మాధవరెడ్డి,కె.కిషన్,పి.భద్రయ్య,జి.భవానీప్రసాద్, డి. గన్ను,సుబ్బారావు, శివశంకర్,శివలింగం గౌడ్, చంద్రకాంత్,డాక్టర్ బి. దేవయ్య,శశికళ పిడి. మహిపాల్ ,పాషా లు బహుమతులు అందించారు.

# నిత్యం పరమాత్ముని పూజించి అనుగ్రహం పొందండి

**రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి**

**పాపన్నపేట, ఫిబ్రవరి 09: (నమస్తే భారత్ ప్రతినిధి)**

పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామంలో శ్రీ ఉమా కేదారేశ్వర క్షేత్రంలో ప్రతి నెల జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మదానంద సరస్వతి స్వామివారి హాజరై మాట్లాడుతూ పరమాత్ముడికి మించిన సేవ మరొకటి లేదని, నిత్యం పరమాత్ముని పూజించడం వల్ల మనశ్శాంతి లభిస్తుందన్నారు.దైవ బలానికి మించిన బలం మరొకటి లేదని పేర్కొన్నారు.స్వామివారికి పాదపూజను పాపన్నపేట గ్రామానికి చెందిన గాజవాడ రాజేశ్వర్ గుప్తా దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారినీ దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యాంసుందర్ శర్మ,రామ్ శర్మ, నర్సింలు గుప్తా,ఇంద్రసేనారెడ్డి, భూమయ్య గుప్తయాబన్న గుప్తా,భూషణం గుప్తా,ఎర్రం రవీందర్ గుప్తా,విట్టల్ గుప్తా, సంగమేశ్వర్ గుప్తా భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం

**- పాపన్నపేట మండల శాఖ**

**ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**

**పాపన్నపేట, ఫిబ్రవరి 09:(నమస్తే భారత్ ప్రతినిధి)**
పాపన్నపేట కేంద్రంలో సోమవారం పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు అందరు పిఆర్టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి గారి సంఘ సేవలను కొనియాడుతూ ప్రతి బాధ్యుడు సంఘ పటిష్టతకై కృషి చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల కొరకు రాజీ లేని పోరాటం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో సంఘ పటిష్టతకు కృషిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను మండల శాఖ తరుపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రాజు, సురేష్ మండల సీనియర్ బాధ్యులు వెంకట్రాంరెడ్డి, విశ్రాంత మండల విద్యాధికారి మోహన్ రాజు, రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు అంజనా చారి, శ్రీనివాసులు, కిషన్, రవీందర్ రెడ్డి, జనార్ధన్, సంధ్యారాణి, సిద్ధి రాములు, ప్రవీణ్, ధనుంజయ్, మధు, సంతోష్, పసియుద్దీన్, పోత రెడ్డి, వెంకట్, చందు, సలీం పాల్గొన్నారు.



## పెంచికల్ పేట్ మండలం పరిధి లో గల ప్రభుత్వ పాఠశాలలోపోలీస్ కళా బృందంచేఅవగాహనకార్యక్రమం

- జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు






**కొమరంబీమ్ఆసిఫాబాద్:ఫిబ్రవరి 09,:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్, ఆదేశాల మేరకు, పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
కళాబృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ప్రమాదాలు, బాల్యవివాహాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్లైన్ నంబర్లు (1930, 100, 1098) వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, యువతలో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కానిస్టేబుల్ సురేశ్, కళాబృంద సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాలూరు గ్రీన్ వరల్డ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 9,:**
దివంగత సిగడాపు సుందర రావు 2010 సంవత్సరం ఫిబ్రవరి 9వ తేదీన స్వర్గస్తులు అయ్యారు. వారి తనయులు కుమారస్వామి, మోహన్ కుమార్ ప్రతి ఆదివారం పేదలకు రాపాక వీధిలో వారి స్వగృహం నందు ఆహార పంపిణీ చేస్తారు. సంక్రాంతి పండుగ సమయంలో వస్త్రాలు అందిస్తుంటారు. సోమవారం గ్రీన్ వరల్డ్ సేవా సంస్థ సాలూరు ఆద్వర్యం లో సాలూరు వైటిసి గర్భిణీల వసతి కేంద్రంలో గర్భిణులకు రొట్టెలు, పండ్లు, బిస్కెట్లు సంస్థ వ్యవస్థాపకులు సంతోష్ కుమార్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో అందించారు.

## తల్లితండ్రులకు పట్టేడంత అన్నం పెట్టండి

- డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్..




**మద్నూర్: ఫిబ్రవరి 09, :**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సాయిబాబా 11వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రోజున డాక్టర్" సద్గురు బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్యగిరి డదెగల్ మాడి ఆశ్రమ పీఠధిపతి) గ్రామం. కుప్పా నగర్, మండలం ఝరాసంగం, జిల్లా సంగారెడ్డి మంగళ హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేస్తూ... జీవితంలో మొదటి గురువు తల్లి,కన్నతల్లిని ఎప్పుడూ కూడా చెడు మాటలు అనకూ డదు దూషించకూడదు. తల్లితండ్రులు మొదటి గురువులు వాళ్లు మనకు ప్రత్యక్షంగా కనిపించే దైవ స్వరూపులు తల్లితండ్రులకు పట్టేడంత అన్నం పెట్టండి. ఈ జన్మని ఇచ్చిన తల్లిదండ్రుల యొక్క రుణం ఏమి ఇచ్చి తీర్చుకోగలం.కన్నతల్లి కన్నుమూస్తే ఏడుపేందుకు ఉన్నంతకాలం కాలతో తన్నుదెందుకురా.. కూలి నాలి పనులు చేసి చదువు నేర్పేరా.. చదివి చదివి ఉన్న కొడుకు పదవికేక్కేరా... మన మనసు ప్రశాంతంగా ఉండాలంటే ఏదైనా ఒక గురువు బాటలో ఉండాలి. గురువు అంటే మొదటగా తల్లిదండ్రులు తర్వాత ప్రత్యక్షంగా మనకు బోధించి మన గురించి ఆలోచించే గురువు. అటువంటి గురువుల దగ్గరికి మనంవెళ్ళినప్పుడు శాంతి సమాధానం తోని ఉండాలి. మనం అనుకుంటాం చాలా రోజు ఉంటామని ఈ భూమి పైన ఉన్నన్ని రోజులే భక్తి చేయాలి. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం భక్తులు పక్క మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. భక్తులందరికి సాయిబాబా సేవ సమితీ ఆధ్వర్యంలో అన్నదానం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది...

## ఆ కారుపై కళ్లు చెదిరే ఆఫర్: ఈ నెలలో కొంటే ఏకంగా రూ.3.8 లక్షలు ఆదా




ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ తన వినూత్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ టాటా కర్వ్ ఈవీపై ఫిబ్రవరి 2026 నెలలో అదిరిపోయే డిస్కౌంట్లను ప్రకటించింది. మీరు కొత్త ఎలక్ట్రిక్ కారు కొనాలని ప్లాన్ చేస్తుంటే, ఈ నెలాఖరు వరకు రూ. 3.8 లక్షల వరకు భారీ ప్రయోజనాలను పొందే సువర్ణావకాశం ఉంది. టాటా కర్వ్ ఈవీపై లభిస్తున్న ఆఫర్లు, దాని ధర, అదిరిపోయే ఫీచర్ల గురించి వివరంగా తెలుసుకుందాం.మోడల్ ఆధారంగా డిస్కౌంట్లుటాటా కర్వ్ ఈవీపై లభిస్తున్న డిస్కౌంట్లు ఆ కారు తయారీ సంవత్సరం, వేరియంట్ ఆధారంగా మారుతూ ఉంటాయి. మీరు 2025లో తయారైన (మోడల్ ఇయర్ 2025) స్టాక్‌ను ఎంచుకుంటే గరిష్టంగా రూ. 3,80,000 వరకు లబ్ధి చేకూరుతుంది. అదే సరికొత్త 2026 మోడల్ అయితే దాదాపు రూ. 3,30,000 వరకు ఆదా చేసుకోవచ్చు. ఈ మొత్తం ప్రయోజనాలు క్యాష్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ డిస్కౌంట్, లాయల్టీ బోనస్ రూపంలో లభిస్తాయి. అయితే మీ నగరంలోని డీలర్‌షిప్‌ను బట్టి ఈ ఆఫర్లలో స్వల్ప మార్పులు ఉండవచ్చు.ధర, లభించే వేరియంట్లుమార్కెట్లో టాటా కర్వ్ ఈవీ ధర రూ. 17.49 లక్షల నుండి ప్రారంభమై రూ. 22.24 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. ఇది ప్రధానంగా క్రియేటివ్, అకాంప్లిష్డ్, ఎంపవర్డ్ అనే మూడు ట్రిమ్స్‌లో అందుబాటులో ఉంది.

# కరాసువలసలో ఆర్థిక అక్షరాస్యతకు బలమైన అడుగు

**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, ఫిబ్రవరి 9,** సాలూరు మండలం కారాసువలస గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్థులకు కేవైసీ, సికెవైసీ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొం దించడం, ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా అందేలా చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయధికారి ఫణికుమార్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తన బ్యాంకు ఖాతాకు కేవైసీ పూర్తి చేసుకుంటేనే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సక్రమంగా చేరుతాయని తెలిపారు. సికెవైసీ ప్రక్రియ ద్వారా ఖాతాదారుల వివరాలు భద్రంగా నిల్వవుండి, మోసాలకు తావులేకుండా డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షి తంగా మారుతాయని పేర్కొన్నారు. కౌన్సిలర్లు శ్రావణ్ కుమార్, భవానీ శంకర్, ముకేశ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడం ద్వారా ప్రజల భవిష్యత్తు మరింత బలపడుతుందని చెప్పారు. ప్రతి కుటుంబం కేవైసీ పూర్తి చేసుకుని బ్యాంకింగ్ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో వెలుగు గ్రామ సీసీ, వీవోఏ, సభ్యులు పాల్గొని ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ డైరెక్టర్ ఆంజనేయులు, మేనేజర్ అశోక్‌లకు నిర్వాహకులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సాలూరు లో అప్రెంటీస్ మేళా కు విశేష స్పందన



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 9,:**ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ సాలూరు లో సోమవారం అప్రెంటీషిప్ మేళా... కు మంచి స్పందన లభించింది
వివిధ ట్రేడ్ లో నుండి శిక్షణ పొంది పాస్ అయినటువంటి విద్యార్థులు 120 మంది రిజిస్టర్ కాగా.... ఇంటర్వ్యూకి 68 మంది హాజరయ్యారు వీరిలో 24 మంది విశాఖపట్నం కంపెనీలకు ఎంపిక కాగా.... విజయనగరం, విశాఖపట్నం జిల్లా కి సంబంధించి కస్ కార్ప్ లిమిటెడ్ కు 20 మంది ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎంప్లాయ్మెంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ అజయ్,స్థానిక గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసచారి, అడ్వైజర్ కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కు ఐటిఐ తర్వాత అప్రెంటిషిప్ శిక్షణ కొరకు అవగాహన కల్పిస్తూ.... నేర్చుకుంటున్న పనిలో ప్రావీణ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇప్పటివరకు రిజిస్టర్ అయి.. ఇంటర్వ్యూకు హాజరుకాలేని విద్యార్థులు ఈ శనివారం లోపు ఐటిఐ కి వచ్చి వారి యొక్క దరఖాస్తుల ను అందించగలరు అని తెలిపారు.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించనందున

- కాంగ్రెస్ పార్టీని ఓడించండి
- ఎమ్మార్పి ఎస్ జాతీయ నాయకులు రేగుంట కేశవ రావు

**కొమరంబీమ్ఆసిఫాబాద్:ఫిబ్రవరి 09,, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అఖిలభారత మాలి సంక్షేమ సంఘం భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతుకాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను ఓడిం చండి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగఅన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించండి ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 20 కౌన్సిలర్ స్థానాలు ఉండగా ఏ ఒక్క స్థానం కూడా మాదిగలకు కేటాయిం చకపోవడం సిగ్గుచేటుని, యస్. సి. రిజర్వ్ స్థానాలైనా1వ స్థానం నుండి కానీ 16వ స్థానం 10 స్థానం నుండి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవకాశాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మాదిగ వాడలకు పోయి మాదిగల్ని ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతారు
ఆ నాయకులే సమాధానం చెప్పాలి. కనీసం ఒక్క స్థానాన్ని కూడా కేటాయించ పోవడము మాదిగలని రాజకీయంగా ఎదగకుండా ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారే తప్ప
కాంగ్రెస్ పార్టీలో మాదిగల ను రాజకీయ చైతన్యం కల్పించ డంలో పూర్తిగా విఫలమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒకే వర్గానికి కొమ్ము కాస్తూ మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ వారిని బానిసలుగా వాడుకుంటున్నారు. భవిష్యత్తులో మాదిగలను ఏ పార్టీ విస్మరించి పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం




చేస్తే జిల్లా కేంద్రంలో ఉన్న ఆయా రాజకీయ పార్టీల పేర్లపై అంబేద్కర్ సాక్షిగా చావు డబ్బు కొడతాం,నేటికీ ఆసిఫాబాద్ మండలంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి లాంటి పార్టీలు నేటికీ కనీసం మండల అధ్యక్షు పదవులు ఇచ్చిన పాపాన పోలేరు.
ఎస్సీ సెల్లో బంధిస్తూ మాదిగలను తమ పార్టీ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. మాదిగల్ని ఈ మండలంలో రాజకీయంగా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిగ వాడలకు పోయి ఏమి చెప్పి ఓట్లు అడుగుతారని, సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. మాదిగలు జెండాలు కట్టడం జై కొట్టం కొరకే నా గెలిచిన ఇతర నాయకుల ముందర డప్పులు కొట్టించుకోవడమేనా ఇదేనా మీ సామాజిక న్యాయం ఇదేనా మీ సమానత్వం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ లో ఉన్నటువంటి మాదిగ ఉపకులాలకు, మాదిగల ఆత్మగౌరాన్ని దెబ్బతీస్తూ మాదిగలను, రాజకీయంగా అణిచివేత గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఏ ఒక్కరు కూడా ఓటు వేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.
ఈ కార్యక్రమం లో రేగుంట కేశవ్ రామ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు,చంద్రగిరి సుదర్శన్ మాదిగ రాష్ట్ర నాయకులు,పొన్నాల నారాయణ మాదిగ జిల్లా నాయకులు,
చంద్రగిరి రవి మాదిగ జిల్లా నాయకులు పోల్కార్ రామచందర్ మాదిగ మండల నాయకులు,
ఈరిగినాలా సురేష్ మాదిగ మండల నాయకులు
కే రాజు తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పెట్టుబడి అంత సులభం కాదు ఎందుకంటే

సాధారణంగా పెట్టుబడి అంటే మనకు గుర్తొచ్చేవి బంగారం, వెండి. కానీ ఇటీవల కాలంలో 'రాగి'ధరల్లో కనిపిస్తున్న పెరుగుదల మదుపరుల దృష్టిని అటువైపు తిప్పుతోంది. పారిశ్రామి కంగా రాగికి ఉన్న డిమాండ్ దృష్ట్యా, ఇందులో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయన్న ఆశలు పెరుగుతున్నాయి. అయితే, బంగారం లేదా వెండిని కొన్నంత సులభంగా రాగిలో పెట్టుబడి పెట్టడం సాధ్యం కాదు. మన దేశంలో రాగికి సంబంధించి ప్రత్యేకంగా ఈటీఎఫ్‌లు మ్యూచువల్ ఫండ్స్ అందుబాటులో లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. మరి సామాన్య మదుపరులకు ఉన్న మార్గాలేమిటి ఇందులో ఉన్న రిస్క్ ఏంటి అనే అంశాలపై ఆర్థిక నిపుణుల విశ్లేషణ ఇదీ..దేశీయంగా నేరుగా రాగిని కొని దాచుకోవడం ఆచరణాత్మకం కాదు కాబట్టి, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి ఉంటుంది. అందులో మొదటిది కమొడిటీ ఎక్స్ఛేంజీలు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ ద్వారా ఫ్యూచర్స్ కాంట్రాక్టులను కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం రాగి ఫ్యూచర్స్ ధర కిలోకు సుమారు రూ. 1,235 వద్ద ఉంది. అయితే, ఇది అత్యంత అస్థిరతతో కూడిన మార్గం. మార్కెట్‌పై పూర్తి అవగాహన ఉన్న ట్రేడర్లు మాత్రమే దీనిని ఎంచుకోవడం శ్రేయస్కరం. మైనింగ్ కంపెనీల షేర్లు..
ప్రత్యక్షంగా రాగిని కొనలేకపోయినా, రాగిని ఉత్పత్తి చేసే కంపెనీల షేర్లను స్టాక్ మార్కెట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ఈ షేర్ల ధరలు కేవలం రాగి ధరల పైనే కాకుండా, ఆ కంపెనీల ఆర్థిక స్థితిగతులు, అప్పులు, యాజమాన్య సామర్థ్యంపై కూడా ఆధారపడి ఉంటాయి. ఇక మూడవది అంతర్జాతీయ ఫండ్స్ కొన్ని మ్యూచువల్ ఫండ్ సంస్థలు విదేశీ గనుల సంస్థల్లో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అలాగే 'లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ ద్వారా అంతర్జాతీయ ప్లాట్‌ఫామ్‌లపై గ్లోబల్



కాపర్ ఈటీఎఫ్‌లలో మదుపు చేయవచ్చు. కానీ ఇక్కడ కరెన్సీ హెచ్చుతగ్గుల ప్రభావం పెట్టుబడిపై ఉంటుంది.రిస్క్ ఎక్కువ.. జాగ్రత్త తప్పనిసరిరాగి ధరలు పెరగడం చూసి ఆకర్షితులయ్యే వారు ఒక విషయాన్ని గమనించాలి. బంగారం, వెండిని 'సురక్షిత ఆస్తులు' గా భావిస్తారు, కానీ రాగి అలా కాదు. దీని ధరలు పూర్తిగా పారిశ్రామిక సరఫరా-డిమాండ్‌పై ఆధారపడి ఉంటాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వచ్చే మార్పులు రాగి ధరలను ఒక్కసారిగా పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాగిలో పెట్టుబడి అనేది కేవలం వైవిధ్యం కోసం మాత్రమే ఉండాలి. మీ మొత్తం పెట్టుబడిలో చాలా చిన్న శాతాన్ని మాత్రమే ఇటువైపు మళ్లించాలి. అవగాహన లేకుండా భారీగా పెట్టుబడి పెడితే
కష్టార్జితం ఆవిరయ్యే ప్రమాదం
ఉందని మర్చిపోవద్దు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
మంగళవారం,
ఫిబ్రవరి 10, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

- విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు
- సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు






**పరిగి ఫిబ్రవరి 10 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధి పాఠశాలలో విద్యా ర్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడు లు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృ ందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లా డుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తు న్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధప డుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం, టైమ్ ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాల ప్రభావం**

చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగం ధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలి కలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు సామాజికంగా విడిగా ఉండడం వంటి పరిస్థితులకు గురౌతారు. బాల్య వివాహాలతో చదువు ఆగి పోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వ యస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవా టుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా లాంటివి వినియోగిస్తే చర్యలు తప్పవు, గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్ర యాలను చేస్తే పోలీసులకు సమాచారం అందిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఉపాధ్యాయ బృం దం, షీ టీం కళాబృందం, ఇన్చార్జి అశోక్, సభ్యులు, సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చిన్న పిల్లలను వీటికి దూరంగా ఉంచండి.. లేదంటే చాలా ప్రమాదం



ఇటీవలి కాలంలో పిల్లల్ని పెంచడం తల్లిదండ్రులకు పెద్ద సవాల్‌గా మారింది. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఎన్నో అనర్థాలు జరిగే అవకాశముంటుంది. బిజీ లైఫ్ స్టైల్ కారణంగా పిల్లల్ని పెంచే విషయంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతు న్నారు. పిల్లల్ని అర్థం చేసుకుని పెంచడమే కాదు.. వారి విషయంలో తగు జాగ్రత్తలు పాట ించడం కూడా ముఖ్యమే. 1. ఊపిరాడకుండా చేసే వస్తువులు:చిన్న పిల్లలకు.. నాణేలు, బటన్లు ఇతర చిన్న చిన్న వస్తువులు గొంతులో ఇరుక్కునే ప్రమాదం ఉంది. వాటిని పిల్లలకు దగ్గరగా ఉంచకూడదు. ప్లాస్టిక్, చెక్కబొమ్మలు కొనేటప్పుడు వయసు పరిమితి తప్పకుండా చూడాలి. వాటితో గాయాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 2. విషపూరితమైన పదార్థాలు:రంగు రంగుల మాత్రలను చూడ గానే ఆకర్షితులయ్యే పిల్లలు వెంటనే వాటిని నోట్లో వేసుకునే ప్రయత్నం చేస్తుంటారు. అది చాలా ప్రమాదకరం.. కాబట్టి మెడిసిన్స్ దూరం గా ఉంచాలి. క్లీనింగ్ లిక్విడ్స్ అంటే ఫ్లోర్ క్లీనర్లు, డిటర్జెంట్లు, ఫినాయిల్ బాటిళ్లను ఎత్తులో లేదా లాక్ చేసిన అల్మారా వంటి వాటిలో ఉంచాలి. నెయిల్ పాలిష్, పెర్ఫ్యూమ్స్ వంటివి కూడా డేంజరే కాబట్టి వాటినీ దూరంగా ఉంచడం ఉత్తమం. 3. పదునైన, ఎలక్ట్రానిక్ వస్తువులు:కత్తులు, కత్తెరలు మొదలగు పదునైన వస్తువులను ఎట్టిపరిస్థితుల్లో పిల్లలకు అందుబాటులో ఉంచకూడదు. వీట వల్ల చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉంట ుంది. ఎలక్ట్రానిక్ వస్తువులనూ పిల్లలకు చేరు వలో ఉంచకూడదు. ప్లగ్ పాయింట్లు.. పిల్లలకు అందేంత ఎత్తులో ఉంటే వాటికి తప్పనిసరిగా సేఫ్టీ కవర్లు వాడాలి. లేదంటే విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది. అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటినీ దూరంగా ఉంచాలి. 4. ప్లాస్టిక్ కవర్లు దూరంగా ఉంచాలి:ప్లాస్టిక్ కవర్లను పిల్లలకు దూరంగా ఉంచాలి. పిల్లలకు తెలియకుండా ముఖానికి వేసుకుంటే ఊపి రాడక ప్రమాదం వాటిల్లే అవకాశముంది. నీటి గుంత(సంపు)ను తప్పకుండా మూసి ఉంచాలి. నీటితో నిండిన డ్రమ్ము, బకెట్, గోలెం(సిమెంట్ తొట్టి) వంటి వాటికి దూరంగా పిల్లలను ఉంచాలి. 5. స్మార్ట్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలి:ఈ మధ్యకాలంలో చాలా మంది.. చిన్న పిల్లలకు సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్ లలో బొమ్మలు చూపిస్తూ ఎంటర్‌టైన్ చేస్తు న్నారు. ఇది చాలా ప్రమా దం అంటు న్నారు వైద్య నిపుణులు. వీటివల్ల.. పిల్లల కళ్లు, మెదడుపై ప్రతికూల ప్రభావం కలిగే అవకాశం ఉందంటున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలకు వీటిని దూరంగా ఉంచాలి.

# కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

- ఆఖరి నాడు ఇంటింటి ప్రచారం పాల్గొన్న
- పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి







**పరిగి ఫిబ్రవరి 10 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారం సోమవారం ఆఖరి నాడు కావడంతో పరిగి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరిగుతూ ప్రజలను కోరిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు అడ్డమైన అడ్డగోలు హామీలు ఇచ్చారు. అందులో అతి ముఖ్యమైనవి మహిళలకు ప్రతి నెల 2500, ఇందిరమ్మ ఇండ్లిస్తమన్నారు. కానీ కాంగ్రెస్ వాళ్ళు మాత్రం కమిషన్లు తీసుకోని ఇల్లు ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్ళు ఇచ్చిండ్రు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. విద్యార్థులకు 5 లక్షల రూపాయిలు విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారు. రెండు వేల ఫింఛన్ ని నాలుగు వేలు, దివ్యాంగుల ఫింఛన్ ఆరు వేలు ఇస్తమన్నారు. అవేవి ఇవ్వలేదు రైతులకు చేస్తామన్న రుణ మాఫీ చెయ్యలేదు. రైతు భరోసా రాలే. ఇట్ల జూఠా మాటలతోని గద్దెనిక్కిన కాంగ్రెసోళ్లకు మళ్లా ఎందుకు ఓటెయ్యాలేనో ప్రజలు ఆలోచించాలి. రెండు సంవత్సరాలుగా పరిగి మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఏదో ఉద్ధరిస్తాం పట్టణాన్ని అభివృద్ధి చేస్తామంటూ భూమి పూజలు చేస్తూ హడావిడి చేస్తున్నారు. అసలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రానికి రేవంత్ రెడ్డి, పరిగి, కి ఇక్కడి ఎమ్మెల్యే ఏమైనా చేశారా ప్రజలు గమనిం చాల న్నారు. ఒక్క అవకాశం ఇచ్చిన పాపానికి, ప్రజలు అరిగోస పడు తున్నారు. మళ్లీ ఓట్ల కోసం కాంగ్రెస్ మీ ఇళ్ళ ముందుకు వస్తే ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి అని నిలదీయండి అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అదే విధంగా రెండో వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తుమ్మల శ్రీశైలం కు వేసి అతని గెలి పిస్తే మీ వాడు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్య కర్తలు మహిళలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో తొలి సూర్యగ్రహణం చాలా శక్తివంతం.. భారీ నష్టాన్ని ఎదుర్కొనే రాశులివే



2026 సంవత్సరంలో సంభవించబోయే మొదటి సూర్యగ్రహణం చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. 2026 ఫిబ్రవరి 17వ తేదీన మంగళవారం నాడు ఫాల్గుణ అమావాస్య రోజున మధ్యాహ్నం మూడు గంటల 26 నిమి షాలకు సూర్యగ్రహణం ప్రారంభమ వుతుంది. అది రాత్రి 7 గంటల 57 నిమిషాల వరకు కొనసాగుతుంది.తొలి సూర్యగ్రహణం.. ఈ రాశులకు నష్టంఈ సమయంలో సూర్యుడు శని రాశి అయిన కుంభరాశిలో సంచారం చేస్తాడు. దీని ప్రభావం ద్వాదశ రాశుల వారి పైన పడుతుంది. ఈ సూర్యగ్రహణం కొన్ని రాశుల వారికి ప్రతికూల ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంది, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మరి మొదటి సూర్యగ్రహణం కారణంగా ఇబ్బంది లను ఎదుర్కొనే ఆ రాశులను తెలుసుకు ందాం.సింహరాశిసింహ రాశి వారికి మొదటి సూర్యగ్రహణం తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సూర్యగ్రహణం నాడు మీరు ఏ పని చేసిన ఇబ్బందులు ఎదురవుతాయి. వ్యక్తిగత మోసాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆర్థిక విషయంలోనూ, ఆరోగ్య విషయాలలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. కన్యారాశికన్యారాశి నుంచి ఆరో స్థానంలో సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఈ సమయంలో కన్యారాశి జాతకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగులు వ్యాపారులు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. ఈ సమయ ంలో ఎవరిని గుడ్డిగా నమ్మకూడదు. పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి. ఆర్థిక విషయాలలో అప్రమత్తంగా ఉండాలివృశ్చిక రాశివృశ్చిక రాశి నుంచి నాల్గవ స్థానంలో సూర్యగ్రహణం ఏర్పడడం వల్ల వృశ్చిక రాశి వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కో వాల్సి వస్తుంది కుటుంబ జీవితంలో ఆందో ళనలు పెరిగే అవకాశం ఉంది. తల్లిదండ్రుల ఆరోగ్యం పైన ప్రభావం చూపించే అవకాశం ఉంది. పెట్టుబడులు, ఆస్తి సంబంధిత విషయా లలో రిస్క్ తీసుకోకూడదు. చెడు స్నేహాలు చేయకుండా ఉంటే మంచిది.కుంభరాశిమొదటి సూర్యగ్రహణం కుంభరాశి వారికి ప్రతికూల ఫలితాలను ఇస్తుంది. ఈ సమయంలో వీరికి మానసిక ఒత్తిడి పెరుగుతుంది ఇది వీరి ఆరోగ్యం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చేపట్టిన పనులలో నిరాశ ఎదురవుతుంది. పెట్టుబడి పెట్టే విషయంలో జాగ్రత్తగా ఉండా ల్సిన అవసరం ఉంది.మీనరాశిసూర్య గ్రహణ సమయంలో మీన రాశి వారి జాగ్రత్తగా ఉం డాలి. వర్తక వ్యాపారాలు చేసే వారికి తీవ్రమైన నష్టాలు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక విష యాలలో అప్రమత్తంగా ఉండకుంటే ఇబ్బం ది పడతారు. ఇష్టం వచ్చినట్టు ఖర్చులు పెడితే నష్ట పోతారు. ఆరోగ్యపరంగా ఇబ్బం దులు ఎదు రవుతాయి. ఈ సమయంలో ఓపి కగా వ్యవ హరించడం అవసరం.ఈ సమా చా రం జ్యో తిష్య నిపుణులు మరియు ఇంటర్నెట్ లో లభిం చిన సమాచారం ఆధారంగా రూపొం దిం చబ డింది. దీనిని ధ్రువీక రించలేదు.

# తాండూరులో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**పరిగి ఫిబ్రవరి 10 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తాండూరు పట్టణంలోని 25, 32, 34, 36, పైలెట్ రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మరోసారి మోసపోకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాండూరు మునిసిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరబోతోంది. వార్డు నెంబర్ 25లో నషీరా భాను, 32 వార్డులో మహేశ్వరి, 34, సుప్రీతా కరుణాకర్, 36 వ వార్డులో రూపా రుద్రు పాటిల్ ను గెలిపించండన్నారు. గతంలో నేను మంజూరు చేసిన వార్డుకు కోటి రూపాయల నిధులతో ఆయా వార్డుల్లో ప్రజల సమస్యలు తీర్చామన్నారు. కనీస మౌళిక సదుపాలకు ప్రాధాన్యతను ఇచ్చి సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లో లాంటివి తన హయాంలో నిర్మించా మన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అసెంబ్లీ ఎన్నికలో ఓట్లు దండుకొని పారిపోయారు. నేను అడుగుతున్నాను.. మీ పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలు మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు..మీలో ఎవరైనా కోటీశ్వరులు అయ్యారా.. కల్యాణలక్ష్మీ కింద మనం రూ.లక్ష ఇస్తే వారు తులం బంగారం ఇస్తామన్నారు. ఎవరికైనా తులం బంగారం ఇచ్చారా..అవేవి ఇవ్వలేరు.. ఇవ్వరు కూడా అందుకే కాంగ్రెస్ ను మరోసారి నమ్మి మోసపోవాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రాశులవారికి జాక్‌పాట్.. సూర్య శుక్రుల స్థితి కారణంగా





జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గ్రహాల సంచారాల వల్ల కొన్ని రాశుల వారికి శు భఫలితాలు వస్తాయి. ముఖ్యంగా చంద్రుని సంచారం, సూర్యుడు-శుక్రుడి స్థితి కారణంగా ఆర్థికంగా, ఉద్యోగాల్లో, కుటు ంబ జీవితంలో మార్పులు కనిపిస్తాయి. ఇక నేడు మరికొన్ని రాశులు జాగ్ర త్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు ముఖ్య గ్రహాల సంచారంతో కలిగే ద్వాదశ రాశుల ఫలితాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

మేషంమేషరాశి జాతకులకు ఆర్థికంగా అనుకూలత ఉంటుంది. పనుల్లో ఆలస్యం ఉన్నా చివరకు ఫలితం దక్కుతుంది. కుటుంబంలో శుభవార్తలు వినే అవకాశం ఉంది.వృషభంవృషభ రాశి జాతకులకు నేడు ఖర్చులు పెరుగుతాయి. ఆలోచన లేకుండా నిర్ణయాలు తీసుకోకండి. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం.మిథునంమిధునరాశి వారికి ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. అధికారుల ప్రశంసలు అందుకుంటారు. స్నేహితుల సహకారం ఉంటుంది.కర్కాటకంకర్కాటక రాశి జాతకులకు మానసిక ఒత్తిడి తగ్గుతుంది. పాత సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.సింహంనేడు సింహరాశి వారికి ఆదాయం పెరుగుతుంది. కొత్త అవకాశాలు వస్తాయి. కుటుంబ సభ్యులతో సమయం గడపడం మంచిది.కన్యకన్యా రాశి జాతకులు నేడు వివాదాలకు దూరంగా ఉండాలి.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల శిక్ష

- వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**పరిగి ఫిబ్రవరి 10 :** వికారాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ వికారాబాద్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపిన వివరాల ప్రకారం. 2023లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం: 150/2023 ప్రకారం.. వికారా బాద్ మండలానికి చెందిన అత్వెల్లి నరేందర్ అలియాస్ నరేష్, అనే వ్యక్తి ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు పోక్సో చట్టం ఇతర ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు.


ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సి.హెచ్. చంద్ర కిషోర్ సమక్షంలో జరిగింది. పోలీస్ అధికారులు సమర్పించిన శాస్త్రీయ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 20 వేల రూపాయల జరిమానా విధించారు. అంతేకాకుండా, బాధితురాలి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పరంగా రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని అందజేయాలని కోర్టు ఆదేశించింది. నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా వ్యవహరించిన అధికారులను సిబ్బందిని ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా అభినందించారు. నాటి దర్యాప్తు అధికారులు టి. శ్రీను అప్పటి వికారాబాద్ సి.ఐ, బి.వి. సత్యనారాయణ అప్పటి వికారాబాద్ ఎస్‌డిపిఓ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దోస్, ప్రస్తుత సీఐ కె. రఘు కుమార్, కోర్టు లైజనింగ్ ఎస్. నిరంజన్ గౌడ్, భరోసా సెంటర్ ప్రతినిధులు శ్వేత ఎస్ఐ, కీర్తి ఆకుల, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎల్. నరేందర్ ఏ.ఎస్.ఐ, జి. మణిక్ ప్రభు పీసీ,లను ఎస్పీ ప్రశంసించారు.మహిళలు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# ఇండియాతో ఆడాలంటే.. 3 కీలక షరతులు పెట్టిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు



ఇస్లామాబాద్: టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియాతో ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న మ్యాచ్‌ను ఆడబోమని పాకిస్థాన్‌చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్‌ను నిర్వహించేందుకు ఐసీసీ తమ వంతు ప్రయత్నం చేస్తున్నది. ఈ నేపథ్యంలో ఇద్దరు సభ్యుల బృందం పాకిస్థాన్ వెళ్లింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మెన్ మోషిన్ నఖ్వీతో చర్చలు నిర్వహించారు. భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు మూడు కీలక షరతులు పాకిస్థాన్ పెట్టినట్లు తెలుస్తోంది.ఓ మీడియా కథనం ప్రకారం ఆ షరతులు ఇలా ఉన్నాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు వార్షిక నిధులను ఐసీసీ పెంచాలని కోరింది. ఇక ఇండియా, భారత్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లను పునరుద్ధరించాలని ఐసీసీని అభ్యర్థించింది. అయితే ఇండియా, పాక్ మధ్య మ్యాచ్ జరుగుతున్న సమయంలో.. ఆటగాళ్లు ఆన్‌ఫీల్డ్ ఎథిక్స్ పాటించాలని, ప్లేయర్లు అందరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకోవాలని పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీని కోరినట్లు తెలుస్తోంది. టీ20 వరల్డ్‌కప్ బంగ్లాదేశ్‌ను బహిష్కరించిన నేపథ్యంలో ఆ దేశానికి మద్దతు ఇస్తూ ఇండియాతో ఆడేందుకు పాకిస్థాన్ నిరాకరించిన విషయం తెలిసిందే

# భారత్‌తో వివాదం పాక్ నిర్ణయం ఆశ్చర్యం కలిగిస్తోంది: గంగూలీ




ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్ నుంచి పాకిస్థాన్ తప్పుకోవడంపై టీమిండియా మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు పాకిస్థాన్ ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టాడు.'వరల్డ్ కప్‌లో ఒక మ్యాచ్ ఆడకుండా వెనక్కి తగ్గడం ఏంటి? మ్యాచ్ శ్రీలంకలోనే జరుగుతుంది కదా. ప్రపంచ కప్(౧20 ఔశీతీశ్రీస జబజూ 2026)లో ప్రతి పాయింట్ ఎంతో కీలకం. ఇలాంటప్పుడు పాక్ తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది' అని గంగూలీ వ్యాఖ్యానించాడు. ఈ విషయంపై కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా స్పందించాడు. 'మేం పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ఫ్లైట్ కూడా బుక్ అయింది. ఫిబ్రవరి 15న మాకు మ్యాచ్ ఉందని చెప్పారు. మిగతా వాళ్ల నిర్ణయం మన చేతిలో ఉండదు' అని సూర్య స్పష్టం చేశాడు.ఇదిలా ఉండగా అమెరికాతో తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో తడబడినప్పటికీ.. భారత్ తన ప్రణాళికలు ఏమీ మార్చుకోకుండా అదే దూకుడును ప్రదర్శించాలని గంగూలీ( సలహా ఇచ్చాడు. 'టీ20 క్రికెట్‌లో మొదటి బంతి నుంచి బాదుతూనే ఉండాలి. భారత్‌లో నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు. చాలా నెలల నుంచి వాళ్లు దూకుడుగానే ఆడుతున్నారు. బాదే క్రమంలో ఒక్కోసారి తడబడే అవకాశాలు ఉంటాయి. అమెరికాపై అదే జరిగింది. అలా అని జట్టు ప్రణాళికలను మార్చుకోకూడదు. ఎప్పటిలాగే ఆడాలి. భారత జట్టు చాలా బలంగా ఉంది. అన్ని విభాగాల్లో సమతూకంగా కనిపిస్తోంది. ప్రపంచ కప్ సాగేకొద్దీ జట్టు జోరు అందుకుంటుంది. సూర్యకుమార్ యాదవ్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో రాణించి ఆత్మవిశ్వాసంతో ప్రపంచ కప్‌కు వచ్చాడు. అమెరికాపై అతడు స్వేచ్ఛగా ఆడాడు. తాను అని నిరూపించుకున్నాడు' అని గంగూలీ చెప్పుకొచ్చాడు.

# టీమిండియా సంచలన నిర్ణయం



టీ20 ప్రపంచకప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. తొలి మ్యాచ్‌లో పసికూన యూఎస్ఏ చేతిలో ఓడిపోయేంత పని చేసిన టీమిండియా, ఇప్పుడు తన రెండో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 12న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నమీబియాతో తలపడనున్న భారత్, మ్యాచ్‌కు ముందు అనూహ్య నిర్ణయం తీసుకుంది. సోమవారం (ఫిబ్రవరి 9) జరగాల్సిన ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌ను జట్టు రద్దు చేసుకుంది. అసలే బ్యాటింగ్ ఫామ్ ఆందోళన కలిగిస్తున్న తరుణంలో సూర్య సేన ప్రాక్టీస్‌కు ఎందుకు దూరంగా ఉందనే చర్చ ఇప్పుడు మొదలైంది.ప్రాక్టీస్ రద్దు వెనుక అసలు కారణం ఏంటి?భారత జట్టు తన ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకోవడం వెనుక అధికారికంగా ఎటువంటి పెద్ద కారణం చెప్పనప్పటికీ, గ్రౌండ్ లభ్యత ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఫిబ్రవరి 10న ఇదే అరుణ్ జైట్లీ స్టేడియంలో నమీబియా, నెదర్లాండ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ చిన్న జట్లకు ప్రాక్టీస్ కోసం మైదానాన్ని కేటాయించాల్సి రావడంతో, భారత్ తన సెషన్‌ను వదులుకుంది. సోమవారం ఉదయం నమీబియా, సాయంత్రం నెదర్లాండ్స్ జట్లు తమ ట్రైనింగ్‌ను పూర్తి చేయనున్నాయి. బీసీసీఐ ఈ రోజును ఆటగాళ్లకు డే ఆఫ్?గా ప్రకటించింది.యూఎస్ఏ మ్యాచ్ పాఠాలుతొలి మ్యాచ్‌లో అమెరికా జట్టు భారత బ్యాటర్లకు చుక్కలు చూపించింది. పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయి, 77 పరుగులకే సగం జట్టు పెవిలియన్ చేరిన వేళ భారత్ ఓటమి అంచున నిలిచింది. ఆ క్లిష్ట పరిస్థితుల్లో సూర్యకుమార్ యాదవ్ తన వీరోచిత 84 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆదుకోబట్టి సరిపోయింది. లేదంటే టీమ్ ఇండియాకు తొలి రోజే పెద్ద అవమానం జరిగేది. ఈ నేపథ్యంలో నమీబియా వంటి జట్లను కూడా తక్కువ అంచనా వేయకూడదని అభిమానులు సోషల్ మీడియాలో హెచ్చరిస్తున్నారు. ప్రాక్టీస్ మానేయడం కంటే లోపాలను సరిదిద్దుకోవడం ముఖ్యమని వారు భావిస్తున్నారు.ఫిబ్రవరి 10న ఫుల్ ప్రాక్టీస్సోమవారం రెస్ట్ తీసుకున్నప్పటికీ, మంగళవారం (ఫిబ్రవరి 10) మాత్రం భారత జట్టు పూర్తి స్థాయిలో మైదానంలోకి దిగనుంది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్టేడియంలో ఫ్లడ్ లైట్ల కింద టీమిండియా ప్రాక్టీస్ చేయనుంది. నమీబియాతో జరగబోయే మ్యాచ్ రాత్రి పూట కాబట్టి, ఆ సమయానికి తగ్గట్టుగా మంగళవారం సెషన్‌ను ప్లాన్ చేశారు. ఈసారి టాప్ ఆర్డర్ బ్యాటర్లు ముఖ్యంగా రోహిత్, విరాట్ కోహ్లీ నెట్స్ లో ఎక్కువ సమయం గడపనున్నారు.బీసీసీఐ కండీషన్ప్రాక్టీస్ సెషన్‌తో పాటు సోమవారం జరగాల్సిన ప్రెస్ కాన్ఫరెన్స్‌ను కూడా బిసిసిఐ రద్దు చేసింది. దీనివల్ల మీడియా ప్రతినిధులకు ఆటగాళ్లతో మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. కేవలం వ్యూహాలను గోప్యంగా ఉంచడానికే ఈ నిర్ణయమా లేక ఆటగాళ్లపై ఒత్తిడి తగ్గించడానికా అనేది స్పష్టంగా తెలియదు. అయితే, 12వ తేదీ మ్యాచ్ కావడంతో 10, 11 తేదీల్లో టీమ్ ఇండియా ముమ్మరంగా శ్రమించనుంది.

# ఈ బ్యాంకులు మీ సొంతింటి కలను నిజం చేస్తాయి! అది కూడా అతి తక్కువ వడ్డీ రేటుకే






చాలా మందికి సొంత ఇంటి కల ఉంటుంది. కానీ ఈ కలకి, వాస్తవికతకు మధ్య ఉన్న అతిపెద్ద అడ్డంకి గృహ రుణ వడ్డీ రేటు. ప్రజలు ఇల్లు కొనాలని ఆలోచించినప్పుడు, ప్రభుత్వ బ్యాంకులే తరచుగా గుర్తుకు వచ్చే మొదటి ఎంపిక. కొంచెం ఎక్కువ వడ్డీ రేటు కూడా చాలా సంవత్సరాలుగా అధిక జువీ×లకు దారితీయవచ్చు, ఫలితంగా లక్షల రూపాయల అదనపు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే చాలా మధ్యతరగతి కుటుంబాలు గృహ రుణాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులపై నమ్మకం ఉంచుతూనే ఉన్నాయి. ఎక్కువ పారదర్శకత, తక్కువ ఛార్జీలు, నమ్మదగిన వ్యవస్థతో, ప్రభుత్వ బ్యాంకులు ప్రాధాన్యత ఎంపికగా ఉన్నాయి. ప్రస్తుతం ఏ ప్రభుత్వ బ్యాంకు చౌకైన గృహ రుణాన్ని అందిస్తుందో తెలుసుకుందాం.ఇటీవలి డేటా ప్రకారం కొన్ని ప్రభుత్వ బ్యాంకులు దాదాపు 7 శాతం వడ్డీకి గృహ రుణాలను అందిస్తున్నాయి, ఇది ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో చాలా ఆకర్షణీయంగా పరిగణించబడుతుంది. లిస్ట్ చూస్తే.. బ్యాంక్ ఆఫ్ ఇండియా (దీూ×) ప్రస్తుతం 7.10 రేటుతో అత్యంత చౌకైన గృహ రుణాన్ని అందిస్తోంది. దాని తర్వాత కెనరా బ్యాంక్ 7.15 శాతం రేటుతో ఉంది. దేశంలో అతిపెద్ద రుణదాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ూదీ×) 7.25 శాతం రేటును అందిస్తోంది, ఇది ఇప్పటికీ భద్రత, నెట్‌వర్క్ పరంగా చాలా పోటీ రేటుగా పరిగణించబడుతుంది.ప్రభుత్వ బ్యాంకుల అతిపెద్ద ప్రయోజనం పారదర్శకత. సాధారణంగా ఎటువంటి దాచిన ఛార్జీలు ఉండవు, రూల్ స్పష్టంగా పేర్కొనబడతాయి. కొన్నిసార్లు పండుగ సీజన్లలో లేదా ప్రత్యేక పథకాల కింద, ప్రాసెసింగ్ ఫీజులు కూడా మాఫీ చేయబడతాయి. అదనంగా ప్రభుత్వ బ్యాంకులు =దీ× రెపో రేటు కోతల ప్రయోజనాన్ని వినియోగదారులకు చాలా త్వరగా అందిస్తాయి. ముఖ్యంగా తక్కువ వడ్డీ రేటు పొందడంలో మీ జ×దీ×ూ స్కోరు కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు ఉన్న కస్టమర్లు మాత్రమే అత్యల్ప వడ్డీ రేట్లకు అర్హులు. తక్కువ స్కోర్లు ఉన్నవారికి బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచవచ్చు.


# బంగారం ధరల్లో ఊహించని మార్పులు.. 10 రోజుల్లో ఎంత తగ్గిందో తెలుసా..?



పసడి ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. ధరల్లో రోజురోజుకి మార్పులు జరుగుతున్నాయి. గత 10 రోజులుగా బంగారం, వెండి ధరల్లో భారీగా హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. అమెరికా–భారత్ మధ్య ట్రేడ్ డీల్, ఇరాన్–యూఎస్ మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నుంచి వచ్చిన సంకేతాలు పెట్టుబడిదారులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. గత వారం రోజులుగా గోల్డ్ రేట్లు తగ్గగా.. ఫిబ్రవరి 9నుంచి ప్రారంభమయ్యే వారంలో పసిడి ధరలు ఎలా ఉంటాయనే దానిపై అనేక అంచనాలు మార్కెట్ వర్గాల నుంచి వెలువడుతున్నాయి. ఒకసారి ఆ విషయాలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.పెరిగే అవకాశం ఉందా..?దీర్ఘకాలిక భౌగోళిక రాజకీయ అనిశ్చితి, వాణిజ్య సుంకాల ఉద్రిక్తతలు కొనసాగుతున్న క్రమంలో రాబోయే రోజుల్లో పసిడి ధరలను ప్రభావితం చేసే అవకాశముంది. ఈ పరిణామాల ప్రకారం గోల్డ్, సిల్వర్ రేట్లు కొంతపైకి కదిరే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత 10 రోజుల్లో పదునైన దిద్దిబాటు జరిగిన క్రమంలో.. రాబోయే వారంలో పెరుగుతాయని విశ్లేషిస్తున్నారు.పది రోజుల్లో రూ.22 వేలు దౌన్పది రోజుల్లో బంగారం ధర ఏకంగా రూ.22,250 తగ్గింది. జనవరి 29న 24 క్యారెట్ల గోల్డ్ రేటు గ్రాముకు రూ.17,885గా ఉంది. ఫిబ్రవరి 8న గ్రాముకు రూ.15,660 వద్ద కొనసాగుతోంది. పది రోజుల్లో గ్రాముకు రూ.2225 తగ్గగా.. 10 గ్రాములపై రూ.22,250 తగ్గిందని చెప్పవచ్చు. ఇక 22 క్యారెట్ల గోల్డ్ ఫిబ్రవరి 8న గ్రాముకు రూ.14,355గా ఉంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ.11,745 వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర కిలో రూ.2.85 లక్షల వద్ద ప్రస్తుతం ఉంది. జనవరిలో రూ.4 లక్షలకుపైగా చేరుకోగా.. ఇప్పుడు భారీగా తగ్గింది. అటు ఎంసీఎక్స్‌లో ఏప్రిల్ గడువుతో ముగిసే ఫ్యూచర్స్ 0.26 శాతం క్షీణించి 10 గ్రాములకు రూ.1,55,050 వద్ద ముగిసింది. మార్చి గడువుతో ముగిసే సిల్వర్ ఫ్యూచర్స్ 1.16 శాతం తగ్గి కిలో రూ.2,49,499 వద్ద ముగిసింది.ఈ వారంలో "బుల్లిష్"గత 10 రోజుల్లో బంగారం ధరలు భారీగా తగ్గడంతో రాబోయే వారంలో హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశముంది. ఈ వారంలో బుల్లిష్‌గా కొనసాగుతాయని అంటున్నారు. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, ఈటీఎఫ్ పెట్టుబడులు పెరుగుతున్న క్రమంలో దీర్ఘకాలిక బలమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఇక భౌగోళిక రాకీయ అనిశ్చితి, ఉద్రిక్తతలు కొనసాగుతున్న క్రమంలో గోల్డ్ ధరలు రాబోయే వారంలో పెరుగుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరి రాబోయే వారంలో గోల్డ్ రేట్లు ఎలా ఉంటాయి..? కొనుగోలుదారులకు షాక్ ఇస్తాయా? అనేది వేచి చూడాలి.

# దీన్ని పాటిస్తే మీ డబ్బు పదింతలు అవుతుంది!



పెట్టుబడి ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తమ డబ్బు సురక్షితంగా ఉండాలని, కాలక్రమేణా పెరగాలని కోరుకుంటారు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ూఖూ) అనేది చిన్న పెట్టుబడులను పెద్ద లాభాలుగా మార్చగల పద్ధతి. మీరు ూఖూని మరింత ప్రభావవంతంగా చేయాలనుకుంటే 7-5-3-1 రూల్‌ను తెలుసుకొని, పాటించాల్సిందే. ఈ రూల్ పెట్టుబడి వ్యవధి, డైవర్సిఫికేషన్, మానసిక దృఢత్వం, పెట్టుబడులలో క్రమంగా వృద్ధి గురించి చెబుతుంది.ూఖూలోని 7-5-3-1 రూల్ అనేది ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (ూఖూలు) ప్రయోజనాలను పెంచడంపై నొక్కి చెప్పే సమగ్ర వ్యూహం. ఈ నియమం పెట్టుబడి వ్యవధి, డైవర్సిఫికేషన్, మానసిక బలం, ప్రతి సంవత్సరం ూఖూ మొత్తాన్ని క్రమంగా పెంచడం ప్రాముఖ్యత గురించి చెబుతుంది.

7 సంవత్సరాల ఓపిక7-5-3-1 రూల్‌లో మొదటి, అతి ముఖ్యమైన భాగం ఏమిటంటే కనీసం 7 సంవత్సరాలు పెట్టుబడి పెట్టడం. స్టాక్ మార్కెట్లో స్వల్పకాలిక హెచ్చుతగ్గులు సర్వసాధారణం, కానీ దీర్ఘకాలంలో మార్కెట్ మంచి రాబడిని అందిస్తుంది. ఏడు సంవత్సరాలు సమ్మేళనం కోసం సరైన అవకాశాన్ని అందిస్తుంది, ఇక్కడ డబ్బు స్వయంగా డబ్బు సంపాదించడం ప్రారంభిస్తుంది. ఎక్కువ సమయం ఉంటే ఫలితాలు అంత ఎక్కువగా ఉంటాయి.5 రకాల డైవర్సిఫికేషన్ఈ రూల్ రెండవ భాగం "5 వేళ్ల ఫ్రేమ్‌వర్క్". దీని అర్థం పెట్టుబడులను వివిధ వర్గాలుగా విభజించడం. ఇందులో నాణ్యమైన స్టాక్‌లు, విలువ స్టాక్‌లు, +ూా.=ూా. స్టాక్‌లు, మిడ్ లేదా స్మాల్ క్యాప్స్, గ్లోబల్ స్టాక్‌లు ఉండవచ్చు. ఒక రంగం బలహీనపడితే, మరొక రంగం మద్దతుగా మారుతుంది. ప్రమాదం నియంత్రణలో ఉంటుంది.3 రకాల మానసిక యుద్ధాలుూఖూ చేస్తున్నప్పుడు ఒక పెట్టుబడిదారుడు మూడు మానసిక దశల గుండా వెళతాడు. మొదటిది రాబడి 7-10 శాతం ఉన్నప్పుడు, అంచనాలు ఎక్కువగా ఉన్నప్పుడు. రెండవది రాబడి చాలా తక్కువగా ఉన్నప్పుడు, ఖీణ బాగుందని అనిపించినప్పుడు. మూడవది రాబడి ప్రతికూలంగా ఉన్నప్పుడు, భయం ఏర్పడినప్పుడు. ఈ మూడు రౌండ్లలో సహనమే నిజమైన విజేత అని ఈ రూల్ బోధిస్తుంది.1: ప్రతి సంవత్సరం ూఖూ మొత్తాన్ని పెంచడంఈ రూల్‌లోని చివరి భాగం ఏమిటంటే ప్రతి సంవత్సరం ూఖూ మొత్తాన్ని పెంచడం. మీ జీతం పెరిగితే, ఎందుకు పెట్టుబడి పెట్టకూడదు? మీ ూఖూని పెంచడం వల్ల మీ లక్ష్యాలను వేగంగా సాధించడంలో సహాయపడుతుంది. పదవీ విరమణ లేదా ఆర్థిక స్వేచ్ఛ వంటి మీ పెద్ద కలలకు దగ్గరగా ఉంటుంది.



# కటౌట్ అదిరింది భయ్యా డ్రాగన్ లుక్‌లో ఎన్టీఆర్ న్యూస్టైల్ చూసి ఫ్యాన్స్ ఫిదా

పాన్ ఇండియా స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరోయిన్ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. ఆర్ఆర్ఆర్, దేవర తర్వాత ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ రా యాక్షన్ తో రాబోయే సినిమా పై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.ఇదిలా ఉంటే.. తాజాగా ఎన్టీఆర్ కు సంబంధించి ఓ లేటేస్ట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతుంది. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కనిపించిన తారక్ లుక్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. స్లిమ్ ఫిట్ బాడీ, లాంగ్ బియర్డ్, చెవికి రింగ్, బ్లూ జీన్స్ విత్ హుడ్డీతో మరింత స్టైలిష్ గా కనిపిస్తున్నారు. ప్రస్తుతం తారక్ న్యూలుక్ చూసి డ్రాగన్ ఫైనల్ లుక్ ఇదే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ న్యూలుక్ ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి.ఓవైపు డ్రాగన్ షూటింగ్ వేగంగా జరుగుతుండగా.. ఈ సినిమా గురించి నిత్యం ఏదోక విషయం నెట్టింట వైరలవుతుంది. తాజాగా ఎన్టీఆర్ న్యూ వీడియో చూస్తుంటే డ్రాగన్ తాజా షెడ్యూల్ ను విదేశాల్లో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ లొకేషన్ హైదరాబాద్ నుంచి జోర్డాన్ కు షిఫ్ట్ చేశారని సమాచారం.



# హీరో విశ్వక్‌సేన్‌కు బాలయ్య, ఎన్టీఆర్ వార్నింగ్

లైలా' డిజాస్టర్ తర్వాత మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా ఫంకీ. జాతిరత్నాలు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కేవీ అనుదీప్ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. డ్రాగన్ బ్యూటీ కాయదు లోహర్ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగ వంశీ నిర్మిస్తోన్న ఈ సినిమా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన టీజర్లు, ట్రైలర్ ఆడియెన్స్ ను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో హీరో విశ్వక్ సేన్ కూడా విస్తృతంగా మూవీ ప్రమోషన్లు చేస్తున్నాడు. ఇందులో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడీ మాస్ హీరో. ఇదే క్రమంలో నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ తనకు ఒక విషయంలో వార్నింగ్ ఇచ్చినట్టు చెప్పుకొచ్చాడు విశ్వక్ సేన్.'నా గత సినిమా లైలా. నేను ఆ సినిమాలో లేడీ గెటప్ లో కనిపిస్తాను. నిజానికి, దర్శకుడు రామ్ నారాయణ ఈ సినిమా కథ చెప్పినప్పుడు కొత్తగా ఉంది, ఈ మధ్య కాలంలో ఎవరు చేయలేదు కదా నేను చేస్తే ఒక కొత్త ప్రయత్నం అవుతుందనుకున్నాను.కానీ ఫైనల్ గా సినిమా క్రింజ్ గా మారింది. ఆడియన్స్ అసలు ఈ సినిమా చూడటానికి కూడా ఇష్టపడలేదు. ఇక ఆ సినిమా బాలకృష్ణ, ఎన్టీఆర్ ఇద్దరూ ఫోన్ చేసి ఇంకోసారి ఇలాంటి ప్రయోగాలు చేయకు అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు' అని చెప్పుకొచ్చాడు విశ్వక్ సేన్.

# సీరియల్లో అమాయకంగా నెట్టింట అరాచకంగా



ప్రస్తుతం సీరియల్ తారలకు హీరోహీరోయిన్లకు మించిన ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. నిత్యం రోటిన్ కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. కానీ స్మాల్ స్క్రీన్ పై చీరకట్టులో ఎంతో అమాయకంగా కనిపించే అమ్మాయిలు.. నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తున్నారు. ఇంతకీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ?కొన్ని సంవత్సరాలుగా స్మాల్ స్క్రీన్ పై సీరియల్స్ ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కరుణ భూషణ్. అప్పట్లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సీరియల్స్ ద్వారా విపరీతమైన పాపులారిటీని సంపాదించుకుంది. కొన్ని సంవత్సరాలుగా స్మాల్ స్క్రీన్ పై సీరియల్స్ ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కరుణ భూషణ్. అప్పట్లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సీరియల్స్ ద్వారా విపరీతమైన పాపులారిటీని ఆహా సినిమాతో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె..ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని శంకర్ దాదా ఎంబీబీఎస్, కొంచెం ఇష్టం కొంచం కష్టం, నిన్నే ఇష్టపడ్డాను, కాటమరాయుడు వంటి చిత్రాల్లో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఆహా అడుగుపెట్టిన ఆమె..ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని శంకర్ దాదా ఎంబీబీఎస్, కొంచెం ఇష్టం కొంచం కష్టం, నిన్నే ఇష్టపడ్డాను, కాటమరాయుడు వంటి చిత్రాల్లో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది.అంతేకాదు.. బుల్లితెరపై మొగలిరేకులు సీరియల్ ద్వారా ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ తర్వాత వైదేహి పరిణయం సీరియల్లోనూ కనిపించింది. తెలుగులో పలు సీరియల్స్ చేసింది. అభిషేకం సీరియల్లో కరుణ అందానికి, అభినయానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అంతేకాదు.. బుల్లితెరపై మొగలిరేకులు సీరియల్ ద్వారా ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ తర్వాత వైదేహి పరిణయం సీరియల్లోనూ కనిపించింది. తెలుగులో పలు సీరియల్స్ చేసింది. అభిషేకం సీరియల్లో కరుణ అందానికి, అభినయానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు.అలాగే పాజిటివ్ పాత్రలతోనే కాకుండా వైదేహి పరిణయం సీరియల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆకట్టుకుంది. కరుణ భూషణ్ ముగ్గురు పిల్లలకు తల్లి. సీరియల్స్ కు దూరంగా ఉన్న ఆమె సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. అలాగే పాజిటివ్ పాత్రలతోనే కాకుండా వైదేహి పరిణయం సీరియల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆకట్టుకుంది. కరుణ భూషణ్ ముగ్గురు పిల్లలకు తల్లి. సీరియల్స్ కు దూరంగా ఉన్న ఆమె సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది.తాజాగా చీరకట్టులో వర్షంలో తడుస్తూ ఫోటోషూట్ చేసింది కరుణ. ఈ ఫోటోస్ నెట్టిటం షేర్ చేయగా.. క్షణాల్లోనే వైరలవుతున్నాయి. దాదాపు 20 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నఈ బ్యూటీ..ి చెదరని అందంతో కట్టిపడేస్తుంది. తాజాగా చీరకట్టులో వర్షంలో తడుస్తూ ఫోటోషూట్ చేసింది కరుణ. ఈ ఫోటోస్ నెట్టిటం షేర్ చేయగా.. క్షణాల్లోనే వైరలవుతున్నాయి. దాదాపు 20 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నఈ బ్యూటీ.. ఇప్పటికీ చెక్కు చెదరని అందంతో కట్టిపడేస్తుంది.

# ఛాంపియన్ హిట్ జోష్‌లో యంగ్ హీరో



ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా, ఒక నటుడిగా ఆయనకు వంద మార్కులు పడ్డాయి. అయితే ఇప్పుడు ఆ హీరో తన రూట్ మార్చి పూర్తిస్థాయి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ వైపు అడుగులు వేస్తున్నారు. టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గా పేరున్న ఒక దర్శకుడు, అలాగే వరుస హిట్లతో దూసుకుపోతున్న ఒక బడా ప్రొడక్షన్ హౌస్ ఈ యంగ్ హీరోకు తోడవ్వబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్ గనుక పట్టాలెక్కితే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇంతకీ ఆ హీరో ఎవరు?టాలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన రోషన్ మేకా.. తన కెరీర్‌ను ఎంతో నెమ్మదిగా, ధృడంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తాజాగా విడుదలైన 'చాంపియన్' సినిమా తర్వాత రోషన్‌కు అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఒక కొత్త తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమాలో హీరోగా నటించబోతున్నారని తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిగా యువతరానికి నచ్చే ఒక స్వచ్ఛమైన ప్రేమకథతో సాగుతుందని టాలీవుడ్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. సీరియస్ పాత్రల నుంచి లైట్ హార్టెడ్, యూత్‌ఫుల్ పాత్రల వైపు రోషన్ మారుతుండటం విశేషక్రేజీ ప్రాజెక్ట్..ఈ చిత్రానికి 'హిట్' సిరీస్‌తో తనకంటూ ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వం వహించబోతున్నారు. క్రైమ్ థ్రిల్లర్స్ నుంచి విరామం తీసుకుని ఆయన మొదటిసారి ఒక లవ్ స్టోరీని టచ్ చేయబోతుండటం ఆసక్తిని కలిగిస్తోంది. ప్రముఖ నిర్మాత నాగ వంశీ తన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత భారీగా నిర్మించనున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా 'మిరాయ్' బ్యూటీ ప్రీతి ముఖుందన్ నటించనున్నారని సమాచారం. చాంపియన్ తర్వాత రోషన్ కెరీర్‌లో ఇది ఒక కీలకమైన మలుపు కానుంది.రోషన్ మేకా చివరిగా 'చాంపియన్' సినిమాలో హీరోగా కనిపించారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ పీరియడ్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయినా, రోషన్ నటనకు మాత్రం విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. ఒక పీరియడ్ డ్రామాలో అంతటి ఇంటెన్స్ ఉన్న పాత్రను పోషించినందుకు రోషన్ ను అందరూ మెచ్చుకున్నారు.చాంపియన్ సినిమా తర్వాత రోషన్ ను పలువురు ప్రముఖ దర్శకులు సంప్రదిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రోషన్‌ను కలిసి అభినందించారట. దీంతో గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో రోషన్ ఒక సినిమా చేసే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ దాదాపు పదేళ్ల తర్వాత ఒక తెలుగు సినిమా ప్లాన్ చేస్తున్నారు.అందులో రోషన్‌ను హీరోగా తీసుకోవాలని ఆయన భావిస్తున్నారట. గౌతమ్ మీనన్ మార్కు రొమాంటిక్ మూవీలో రోషన్ నటిస్తే ఆయన ఇమేజ్ మరో స్థాయికి చేరుకోవడం ఖాయం. వరుస అవకాశాలతో రోషన్ మేకా ఇప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోగా మారుతున్నారు. శైలేష్ కొలను సినిమాతో పాటు గౌతమ్ మీనన్ ప్రాజెక్ట్ కూడా ఓకే అయితే రోషన్? కెరీర్? గాడిలో పడినట్లే అంటున్నారు అభిమానులు...

# అప్పటికే సౌందర్య స్టార్ హీరోయిన్



దర్శకుడు దేవి ప్రసాద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దివంగత నటి సౌందర్య గురించి, అలాగే రమ్యకృష్ణ, నాగ్మా వంటి ఇతర సినీ తారలతో తనకున్న అనుభవాలను వివరించారు. సౌందర్యను తాను మొదటిసారి చూసిన అరుదైన సంఘటనతో పాటు, ఆమె నిరాడంబరమైన వ్యక్తిత్వం, వృత్తిపట్ల నిబద్ధత గురించి అనేక జ్ఞాపకాలను పంచుకున్నారు. దేవి ప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీనివాస్ చక్రవర్తి, రాజశ్రీలతో కలిసి గ్యాంగ్ వార్ చిత్రం కోసం పామ్ గ్రూవ్ హోటల్‌లో కథా చర్చలు జరుగుతున్న సమయంలో ఇది జరిగింది. ఆ చిత్రం కోసం హరీష్ పక్కన ఒక హీరోయిన్ అవసరం పడింది. ఆ సమయంలో, దేవి ప్రసాద్ హోటల్‌లో ఒక పెళ్లి వేడుక జరుగుతుండగా, సోఫాలో తెల్లని చుడీదార్‌లో కూర్చున్న ఒక అమ్మాయిని చూశారు. ఆమె ఇన్నోసెంట్‌గా, భలే ఉందని శ్రీనివాస్ చక్రవర్తికి చెప్పగా, వారు కిందికి వచ్చేవరకు ఆ అమ్మాయి కనిపించలేదు. తర్వాత ఆమె తిరిగి వచ్చి సోఫాలో కూర్చోగా, శ్రీనివాస్ చక్రవర్తి ఆమెను "ఇట్రా" అని పిలిచారు. ఆ అమ్మాయి ఎవరో కాదు, శ్రీనివాస్ చక్రవర్తి స్వయంగా తన కుమార్తె అని పరిచయం చేశారు. అప్పటికే ఆమె కన్నడలో ఒక సినిమా చేసి, తెలుగులో మనవరాలి పెళ్లికి అగ్రిమెంట్ చేసుకోబోతోందని తెలిసింది. అలా సౌందర్య తెలుగు తెరకు పరిచయం అయ్యారు.

# ధురంధర్' సినిమాకు అదే పెద్ద మైనస్



సినిమానే ఊపిరిగా భావించే అతికొద్ది మంది చిత్ర నిర్మాతలలో హీరో ఆమీర్ ఖాన్ ఒకరు. మంచి సినిమాలు తీయడంతో పాటు, చిత్రనిర్మాతలకు మరిన్ని లాభాలు తీసుకురావడానికి ఆయన ఏదో ఒక ప్రణాళికతో ముందుకు వస్తూనే ఉన్నారు. ఇటీవల, తాను స్వయంగా నిర్మించి, నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రాన్ని ఓటీకి బదులుగా యూట్యూబ్‌లో విడుదల చేయడం ద్వారా ఆయన ఒక కొత్త ప్రయోగం చేశారు. ఓటీలకు ఎప్పుడూ వ్యతిరేకమైన ఆమీర్ ఖాన్ ఇప్పుడు భారతీయ సినిమాలు ఎక్కువ లాభాలు ఆర్జించకపోవడానికి గల కారణంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కానీ కొంతమంది ఈ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించడం లేదు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ, "భారతదేశంలో దాదాపు 9,000 నుండి 10,000 సినిమాహాళ్లు మాత్రమే ఉన్నాయి. భారతదేశం వంటి భారీ జనాభా ఉన్న దేశానికి ఇవి చాలా తక్కువ. చైనాలో దాదాపు లక్ష సినిమాహాళ్లు ఉన్నాయి. అమెరికాలో సినిమాహాళ్ల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. మన దేశంలో జనాభాకు సరిపడా సినిమాహాళ్లు లేవు. చైనాలో ఒక సినిమా విడుదలైనప్పుడు, అక్కడి మౌలిక సదుపాయాల కారణంగా, వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. ధురంధర్ సినిమా 5,000 స్క్రీన్లలో విడుదలై 1,000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మనకు 15,000 స్క్రీన్లు అందుబాటులో ఉంటే, ఈ సినిమా కలెక్షన్లు ఎలా ఉండేవో ఒకసారి ఊహించుకోండి. మన దేశంలోని ఒక్క సినిమా హాల్ కూడా లేని ప్రాంతాలు చాలా ఉన్నాయి.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567